# ఆనందకుమారరెడ్డి అమేయకృషితో రెండవ తిరుమలగా తీర్చిదిద్దబడిన టి.నగర్ వేంకటేశ్వర ఆలయం!

పన్నెండు సంవత్సరాల్నుంచీ టి. నగర్‌లోని వేంకటనారాయణ రోడ్‌లోని వేంకటేశ్వర మందిరం క్రమక్రమంగా రెండవ తిరుమల క్షేత్రంగా ప్రవర్థిల్లుతూ వచ్చింది.

ఆనందకుమారరెడ్డి అధ్యక్షతన గల పాలకమండలి అమేయ కృషేనని చెప్పాలి. ఒకప్పుడు ఇన్ఫర్మేషన్ సెంటర్‌గా ఉన్న ఈ మందిరం ఆనందకుమారరెడ్డి తిరుమల వేంకటేశ్వరాలయంగా తీర్చిదిద్దబడింది. అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను దేవస్థానం అధికారిగా నియమించారు. భక్తులరద్దీ దృష్టిలో పెట్టుకుని అలిమేలుమంగా శ్రీవారికి ఎదురుగా హుండీ పెట్టారు. భక్తులు వేసే కానుకలకు మొక్కుబళ్లకు రెండో హుండీని కూడా ఏర్పాటు చేశారు. ఈ రెండు హుండీలు నగదు కానుకలతో మూడురోజులకే నిండిపోవడం జూచి లెక్కపెట్టడానికి తిరుమల నుంచీ పరకామణి అధికారులు వస్తున్నారు. తత్ఫూర్యం టి.నగర్‌లోని ఆంధ్రాబ్యాంక్ అధికారులు వచ్చి, రొఖ్ఖము లెక్కించి టిటిడి అకౌంట్‌లో జమచేసేవారు.

ఆనందకుమార్ రెడ్డి అకుంఠితమైన సేవను చేస్తూ, ఆలయంలో ఆధ్యాత్మికమైన అందచందాలు కూర్చారు. తిరుమల ఆలయంలో జరగుతూన్నట్టు సేవలూ జరిపిస్తూన్నారు. అర్చకుల కొరత ఉన్ననూ ఏ సేవలకూ ఆటంకం కలగడం లేదు. శ్రీవారి ప్రక్కనే అలిమేలు మంగతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. ఒకేసారి శ్రీవారినీ అమ్మవారినీ దర్శించుకునే అదృష్టం కలుగుతూంది. పలుమంది భక్తులు, పరిసర ప్రాంత భక్తులూ టి.నగర్ ఆలయంలోనే మొక్కులు తీర్చుకుంటున్నారు. శనివారం, పర్వపు రోజుల్లో పరిసర వీథులు కూడా 'క్యూలైను' విస్తరించబడుతూంటుంది.

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదములు శని, ఆదివారములందు విక్రయించే ప్రయత్నం చేసారు. తిరుమల శ్రీవారికి జరుగుతూండే సేవలు, నివేదనలు, హారతులు, సుప్రభాతం, ఏకాంత సేవలు జరుపుతున్నారు. టి.నగర్ ఆలయం శ్రీవారి తిరుమల ఆలయానికి వెళ్లిన సంతృప్తిని కలిగిస్తూంది. పూజాకైంకర్యాలతో సంతృప్తి చెందిన శ్రీనివాసుడు భక్తులను పరిపూర్ణంగా అనుగ్రహిస్తున్నాడు.

చెన్నయ్‌లోని టి.నగర్ వేంకటనారాయణ రోడ్‌లో శ్రీవారి సందర్శనా తృప్తిని కలిగించడం కోసం ఆనందకుమార్‌రెడ్డి సల్పిన అహరహ కృషిని గూర్చి ఎంత వ్రాసినా కొంతగానే కనిపిస్తుంది.

**కొత్త అధ్యక్షునిగా శ్రీకృష్ణ నియామకం**

చెన్నయ్‌లోని బ్రహ్మయ్య అండు కంపెనీ నిర్వహణాధికారియైన 'శ్రీకృష్ణ'ను కొత్త అధ్యక్షునిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల పాలకమండలి అధ్యక్షులు చదలవాడ కృష్ణమూర్తి 'శ్రీకృష్ణ'చే ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీకృష్ణ అధ్యక్షులుగా టి. నగర్ టి.టి.డి. ఆలయం మరింత అభివృద్ధీ, భక్తజన సేవా చేయగలవని విశ్వసిస్తున్నాం. ●



ఈ సందర్భములో టిటిడి చైర్మన్ శ్రీ చదలవాడ కృష్ణమూర్తి చేతులమీదుగా ఆనందకుమార్‌రెడ్డి, గోటేటి శ్రీరామారావును సత్కరించారు



# పుట్టుకకు కారణమైన అమ్మ జ్ఞాపకాలను నెమరువేసుకుంటేనే పుట్టినరోజుకు పరమార్థత!

జన్మనివ్వడానికి ముందు కొన్ని నెలలు, జన్మనిచ్చిన తరువాత మరి కొన్ని నెలలు ఆ తల్లి పడే బాధలూ, తీసుకునే ఆహార నియమాలూ కొల్లలు. కనే సమయంలో ఆ తల్లిపడే వేదన మరణవేదనే! ఆ తల్లి ప్రాణాలను నిలుపుకుంటుందా లేదా అనే సందిగ్ధావస్థ. మాతా మరణయాతన సందర్భంలోనే శిశువు జన్మిస్తాడు. అంతటి మరణ బాధ పడిననూ, ప్రక్కలో పడుకోపెట్టిన బిడ్డను చూచి సర్వమూ మరచిపోతుందా తల్లి! ఎంతటి త్యాగదృష్టి, ఓరిమిలను ఎవరు అక్షరబద్ధం చేయగలరు? పుట్టిబట్టకట్టిన వారికి తెలుస్తుందా?

సృష్టికర్తా, స్థితికర్తా, ప్రళయకర్తలకు యివి అనుభవైకం గాకపోవచ్చు. ఆనువంశికంగా వస్తూన్న మనకైనా తెలియదా? పుట్టినరోజు అనగానే కేకుపై నున్న కొవ్వొత్తులను ఆర్పి, కత్తితో ముక్కల్ని కోసి పంచితింటున్నాడు.



అమ్మ- అ-అంటే - మ - అంటే మమకారం కలది. అమ్మ అనురాగానికి మరో ప్రత్యామ్నాయం లేదు. అమ్మ అమ్మే! పుట్టినరోజు జరుపుకునేనాడైనా - ఆ పుట్టుకకు కారణమైన తల్లిని ఆమె అనురాగనిరతినీ తెలుసుకుంటే చాలు. పుట్టినరోజు సార్థకమవుతుంది. ●

# మార్చి 7 నా 84వ పుట్టినరోజు మహా శివరాత్రి! శివాలయంలో అభిషేకం చేసి సంజీవని పీఠాధీశురాలు మా కుటుంబీకులందర్నీ ఆనందపరిచారు!

సంజీవన పీఠం, స్థాపక పీఠాధీశురాలు మాతా కన్యాకుమారి మాయింటి సందర్శనంతో మహదానందం కలిగింది; మరి కొన్ని భవిష్యత్పుట్టిన రోజుల్ని ఆనందాన్ని పొందిన అనుభూతిని కల్గించింది.

ఈ పుట్టినరోజును ఎవరికీ తెలుపకుండా కుటుంబ సభ్యులతో నిరాడంబరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను.

మాతా కన్యాకుమారి శివాలయంలో అభిషేకం చేసుకుని, తన కుటుంబ సభ్యులందరితో మా యింటికి వచ్చారు, ఆశీర్వదించారు. ఆంజనేయుని శేషవస్త్రాన్ని కప్పారు. ఓ గంటకాలం మా కుటుంబ సభ్యులతో ముచ్చటిస్తూ యెనలేని ఆనందం కలిగించారు. మాతాజీ వస్తారని మేమెవ్వరమూ ఊహించలేదు. సంజీవనీ పీఠాన్ని స్థాపించి,108 ఆలయాల్లో 108 హనుమత్సాలీసా ఫలకాల్ని ప్రతిష్టించాలనెడి సంకల్పంతో నిర్విరామంగా ఆలయ పర్యటనల్లో తీరికలేకుండా ఉన్న మాతగారు తన కుటుంబ సభ్యులతో రావడం ఎనలేని ఆనందం కలిగించింది.



සසර්ර්